శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం

- విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలు చిరస్మరణీయం
- కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, అక్టోబర్ 21 : విధి నిర్వ హణలో ప్రాణా లర్పించిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని, శాంతి యుత సమాజమే పోలీసుల లక్ష్యమని, పటిష్ట మైన శాంతిభ ద్రలతోనే అభివృద్ధి సాధ్యమ వుతుందని కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరి ధర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ అమ రుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ కలిసి అమరుల పోలీసు కుటుంబ సభ్యులు, అధికారుల సిబ్బందితో కలిసి అమరవీరుల స్తూపానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అమరుల కుటుంబ సభ్యులను పరామర్శించి శాలువాతో సన్మానించి చిరుకానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ సమాజంలో శాంతిస్థాపన కో సం అసాంఘిక శక్తు లతో జరి పిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరుల త్యాగాలు చిరస్మరణీయమని, అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతలత పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నా రు. అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 31వ తేదీ వరకు సం స్మ రణ కార్యక్రమాలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉ న్న అన్ని పోలీస్ స్టేషన్‌లో ఆన్ డ్రైలో ఓపెన్ హౌస్ కార్యక్ర మాలను నిర్వహించి పోలీస్ విధులు, సాంకేతిక విని యో గం ప్రజార క్షణలో పోలీసు సేవలు, ఫ్రెండ్లి పోలీస్ వ్యవస్థ మొదలైన విషయాలను స్కూల్ పిల్లలకు తెలియ జ్తేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఆన్‌లైన్‌లో వ్యాసరచన పోటీలు, షార్ట్ ఫిలీమ్స్, ఫొటోగ్రఫి, రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీ వంటి కార్యక్రమాలు నిర్వ హిస్తామని తెలిపారు. అనంతరం అమర వీరుల కుటుంబ సభ్యులతో పోలీస్ కార్యాలయంలో వారి సమస్యలు, సంక్షేమం గురించి ఎస్పీ ప్రత్యేకంగా చర్చించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవి ధంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ సమాజంలో శాంతి యు తంగా, ప్రశాంతంగా జీవిస్తున్నామంటే అందుకు కారకులు బార్డర్‌లో పనిచేస్తున్న సైనికులని, సమాజంలో 24గం టలు పనిచేస్తున్నటువంటి పోలీస్ వారే అందుకు కార ణమన్నారు. పోలీస్ అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుం దని చెప్పారు. అనంతరం డాగ్ స్క్వాడ్ పనితీరు, పోలీస్ ఆయుధాల పనితీరుపై విద్యార్థులకు ఎగ్జిబిషన్ నిర్వహించి అవగా హన కల్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, సాయుధ దళ అదనపు ఎస్పీ వీరారెడ్డి, డీఎస్పీ వెంక ట్రేశ్వరరావు, సీఐలు నాగభూ షణ్‌రావు, రాం బాబు, శివకుమార్, ఎస్సైలు అప్పలనాయుడు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కలెక్టర్ ప్రజావాణికి 50 దరఖాస్తులు

వనపర్తి టౌన్, అక్టోబర్ 21: వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 50 ఫిర్యాదులు అందాయని కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలె క్టర్ సంచిత్ గంగ్వార్ చెప్పారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ నగేశ్‌తో కలిసి వీరు వినతి పత్రాలను స్వీకరించారు. సీఎం ప్రజావాణి నుంచి వచ్చిన పెండింగ్ దర ఖాస్తులను సైతం పరిష్కరించాలని ఆదేశించారు. తాసీల్దార్ స్థాయిలో పెండిం గ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను వేగవంతం పరిష్కరించా లని సూచించారు. అనంతరం బాల్య వివాహాలు అరికట్ట డంలో బాలల సంరక్షణ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్ట ర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.

వనపర్తిలో పోలీస్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎస్పీ

నేడు అవగాహన సదస్సు

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ నిరు ద్యోగ యువతకు స్వయం ఉ పాధి అవకాశాలపై అవగాహన సద స్సును నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వా ర్ తెలిపారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం లోని తేజ కన్వె క్షన్ హాల్‌లో ఉదయం 9:30 నుంచి సా యం త్రం 5గంటల వరకు యువతకు స్వయం ఉపాధి, ఔత్సా హిక పారిశ్రామిక వేత్తలకు అవగాహన కార్యక్రమం ఉం టుం దని చెప్పారు. చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు సబ్సిడీ రు ణ సదుపా యం కల్పించడానికి యువతకు సరైన అవగా హన లేక పోవడంతో ఆశించిన స్థాయిలో సత్ఫలి తాలు రావ డం లేదన్నారు. జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌క ర్నూ ల్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధిపై అవ గా హన ఉంటుందని, తె లిపారు. ఈ అవగా హన సదస్సుకు ఎంపీ మల్లు రవి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యేలు హాజరవుతారన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశా లలోని విద్యార్థినులకు బాల్య వివా హాల వల్ల కలిగే నష్టాలపై జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును సో మవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా అదనపు కలెక్టర్ సంచిత్‌గంగ్వార్ హాజరై మాట్లాడుతూ బా ల్య వివాహాల కారణంగా అమ్మాయిలు నిర్దేశించుకున్న లక్ష్యా లను అధిరో హించడంలో అటంకాలు ఏర్పడు తున్నాయన్నా రు. చిన్న వయసులో వివాహం చేసుకోవడంతో శారీరక వృ ద్ధిని కొల్పోయి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. 18 ఏండ్లు నిండకుండా వివాహం చేసుకోవద్దని, ఎవ థైా ఒత్తిడి తెస్తే 1098 హెల్ప్ లైన్ నెం బర్‌కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి లక్ష్మమ్మ, డీసీపీవో రాంబాబు, సంక్షేమ అధికారి భాస్కర్ పాల్గొన్నారు.

ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్,ఎస్పీ

క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలపై అధ్యయనం

- కలెక్టర్ సంతోష్

గద్వాల, అక్టోబర్ 21 : క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరుపై అవగా హన పెంపొందించేందుకు జిల్లాకు వచ్చిన 25మంది ట్రైనీ సివిల్ సర్వీ సెస్ అధికారు లతో ఎస్పీ శ్రీనివాస్‌రావుతో కలిసి కలెక్టర్ సంతోష్ సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా భౌగో ళిక పరిస్థితి, నియోజ కవర్గాలు, మండలాలు, పట్టుచీరలు, అ లం పుర్ ఆలయం, ఇరిగేషన్ ప్రాజెక్టులు, చారిత్రక కోటల వంటి ముఖ్యఅంశాలపై అవగా హన కల్పించారు. జిల్లాలో అమల వుతున్న ప్రభుత్వ పథకాలు, చేపట్టే కార్య క్రమాలపై కలెక్టర్ వివరించారు. క్షేత్రస్థా యిలో చేపడు తున్న కార్యక్రమాలను పరి శీలిం చమని అవగా హన పొందాలని వా రికి కలెక్టర్ సూచించారు. 25మంది శిక్ష ణ అధికారుల కోసం 5గ్రూపులు ఏర్పా టు చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో వీరి కోసం అధికారులను కేటా యించినట్లు తె లిపారు. ధరూర్ మండలంలోని ఉప్పేరు, మానవపాడు మండలంలోని కలుకుంట్ల, ఇటిక్యాల మండలంలోని కోదండా పురం, మల్దకల్ మండలంలోని పెద్దతండా, ఉం డ వెల్లి మండలంలోని బస్వాపూర్ గ్రామం తోపాటు గద్వాల, అలం పుర్ మున్సిపా లి టీలు కేటాయించినట్లు తెలిపారు. గ్రా మాల్లో పరిశీలన కోసం ఎంపీడీవోలు, తా సీల్దార్లు, ఎస్‌హె చ్‌వోలు అందుబాటులో ఉంటారని తెలిపారు. శిక్షణకు వచ్చిన అధి కారులంతా అక్టోబర్ 21 నుంచి 28 వర కు నిర్దేశించిన షెడ్యూ ల్లు అను గుణంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావే శంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జెడ్పీ సీఈవో కాంతమ్మ పాల్గొన్నారు.

బస్వాపురంలో ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారుల పర్యటన

గద్వాల (ఉండ వెల్లి), అక్టోబర్ 21 : ఉండవెల్లి మండలం బస్వాపురం గ్రామం లో సోమవారం ఐదుగురు ట్రైనీ సివిల్ స ర్వీ సెస్ అధికారులు పర్యటించారు. గ్రామ స్తులు వారికి భాజ భజంత్రీలు, బతుకమ్మ లతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తిరుపతన్న మాట్లాడుతూ గ్రా మంలో ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ కా ర్యాలయంలోని రికార్డుల పరి శీలన, అధి కారుల ఉద్యోగ నిర్వహణపై ఐదు రోజుల ట్రైనిం గ్‌లో భాగంగా వచ్చినట్లు తెలిపారు. గ్రామానికి లోకేశ్‌కుమార్(ఐఎస్ఎస్ 20 24 బ్యాచ్), రామకృష్ణ శరణ్ (ఐపీఎస్ 2022 బ్యాచ్), ప్రతీక్ గెహ్లోట్ (ఐపీఎస్ 2021 బ్యాచ్), అతుల్‌కుమార్ సింగ్ జీ ఎల్ (ఐఆర్ఎస్ ఐటీ 2022 బ్యాచ్), హి మాన్షు త్యాగి ఏజీఎల్ (ఐఎఫ్‌వోఎస్ 2022బ్యాచ్) పర్యటనలో ఉన్నారన్నారు.

తండాలో పర్యటించిన అధికారులు

మల్దకల్, అక్టోబర్ 21 : మండలంలో ని పెద్ద తండా గ్రామ పంచాయతీలో ట్రై నీ సివిల్ సర్వీసెస్ అధికారులు పర్యటిం చారు. వీరు ఐదు రోజులపాటు గ్రామంలో ఉండి ప్రజలతో వ్యవసాయం, ఇతర రంగాలతో పాటు మౌలిక వసతులపై ప్రజ లతో చర్చిస్తారని తెలిపారు. ట్రైనీ సివిల్ సర్వీ సెస్ అధికారులు వికాస్ (ఐపీఎస్), పాల్వాయి విష్ణువర్ధన్‌రెడ్డి (ఐఎ ఫ్‌ఎస్‌వో), ఆదామ్ మోహీద్దీన్ (ఐపీవో), హర్షిత్‌కు మార్, (ఐఏఎస్) పాల్గొనగా వీరికి ఎంపీ డీవో, ఎంపీవో స్వాగతం పలికారు.

పెబ్బేరు సంతపై కాంగ్రెస్ రాజకీయం

- ధ్వజమెత్తిన బీఆర్ఎస్ నాయకులు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

పెబ్బేరు, అక్టోబర్ 21: పెబ్బేరు సంత స్థలం వివాదాన్ని కాంగ్రెస్ రాజకీయం చే సి.. అసలు సమస్యను పక్కదోవ పట్టిస్తు న్నదని బీఆర్ఎస్ నాయకులు ఆరో పించా రు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు వనం రాములు మా ట్లాడుతూ సంత స్థలాన్ని కాపా డేందుకు కుర్చీ వేసి కూర్చుంటా అని ప్రగల్భాలు ప లికిన ఎమ్మెల్యే సమస్యను తప్పుదోవ ప ట్టించి తప్పిం చకొనే ప్రయత్నం చేస్తున్నా డని విమర్శించారు. ఎమ్మె ల్యేకు చిత్త శుద్ధి ఉంటే కోర్టు మెట్లెక్కి సంత పెబ్బేరు ప్రజల ఆకాంక్ష అని, దానిపై వేల కుటుంబాలు బతుకు తున్నాయని, కచ్చితంగా ఆ స్థలం ప్రజలకు దక్కాలని ఎందుకు చెప్పడం లే దని వారు ప్రశ్నించారు. ఎన్నికల్లో శపథా లు చేసి గద్దెనెక్కిన ఎమ్మెల్యే మున్సిపల్ తీ ర్మానం కావాలని అడుగగా..అది ఇచ్చి కూడా నెలలు కావొస్తున్నా ఏదో ఒక సాకు చెప్పి దాటవేస్తున్నారని వారు ఎద్దేవా చేశా రు. దగ్గరుండి సంత స్థలానికి కంపౌండ్ కట్టిస్తా అని చెప్పి ఏడాది కావొస్తున్నదని.. ఇంత వరకు స్థలాన్ని కాపాడుకొ నేందుకు ఆయన తీసుకున్న చర్య లేంటో ప్రజలకు వివరించాలని వారు సవాల్ విసిరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పె ద్దింటి వెంకటేశ్, విశ్వ రూపం, రాజ శేఖర్, ఎల్లయ్య, రమేశ్, వెంకటన్నగౌడ్ తదితరు లు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను చెల్లించాలని నిరసన

నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి టౌన్, అక్టోబర్ 21: వనపర్తి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సోమ వారం జిల్లాకేంద్రంలో నిరవధిక సమ్మె చే ప ట్టారు. తొమ్మిది నెలలుగా పెండింగ్ జీ తాల కోసం మున్సిపల్ కార్యాలయం ఎ దుట నిరవధిక సమ్మె చేప ట్టారు. వీరికి మ ద్దతుగా బీఆర్ఎస్, ఏఐటీయూసీ నాయ కులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్య క్షుడు రమే శ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతినెలా సకాలం లో జీతాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, తొమ్మిది నెలలుగా పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నా రు. అనంతరం అందు బాటులో ఉన్న శా నిటరీ ఇన్ స్పెక్టర్‌తో వారు చర్చించారు. కా ర్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కంచె రవి, నాగన్న యాదవ్, అశోక్, ఉంగ్లం తి రుమల్, గిరి, యుగం ధర్‌రెడ్డి, ఏఐటీ యూసీ నాయకులు రమేశ్, గోపాలకృష్ణ, మున్సిపల్ కార్మికులు ఉన్నారు.

ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఉచిత అందించడమే ప్రభుత్వ లక్ష్య మని రాష్ట్ర ప్రణా ళికా సంఘం ఉపాధ్య క్షుడు చిన్నారెడ్డి చెప్పారు. సోమవారం జిల్లా కేంద్రంలోనం ప్రభుత్వ దవాఖాన ఆవర ణలో ఉన్న నూతన భార తీయ జన ఔషధ్ కేంద్రాన్ని సందర్శించి పరి శీలిం చారు. దవాఖానలోని ఔట్ పెషేంట్ వార్డు, టీబీ, ఆరోగ్య శ్రీ, రెడ్‌క్రాస్ సొసైటీ విభాగాలను, హాజరు పట్టికను పరి శీలిం చారు. రికార్డుల నిర్వహణపై ఆయన ఆసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్య క్షుడు రాజేంద్రప్ర సాద్, యాదయ్య, కోట్ల రవి, కదిరె రాములు, వెంక ట్రేశ్వర్‌రెడ్డి, రాగి వేణు, కోండారెడ్డి, రాములు యాదవ్, బాబా, జాన్, అబ్దుల్లా, చరణ్ ఉన్నారు.

SRI BRAMARAMBIKA MALLIKARJUNA SWAMY COLLEGE OF EDUCATION (B.Ed)
(Sponsored & Managed by Osmania Graduates Association & Exhibition Society, Hyd.)
(Affiliated to Palamuru University, Approved by NCTE, Recog. by Govt of T.G)
KALWAKURTHY, NAGARKURNOOL (Dist.) – 509324. Ph:08549-295754
Websites : www.sbmscoe.com
EMPLOYMENT NOTIFICATION
Applications are invited from qualified candidates for the following posts:
(1) Pedagogy subjects: (a) English - 01 (b) Physical Science - 01
Qualifications : Master Degree in Concern Subjects with 55% of Marks and 55% makrs in M.Ed. with NET/SLET/Ph.D
(2) Perspectives in Education : 01
Qualifications : Master Degree in Social Science with 55% of Marks and 55% marks in M.Ed. with NET/SLET/Ph.D
Note:- Preference will be given for experienced condidates for all Posts.
The Eligible Candidates can send their applications forms to the college along with a set of Xerox copies & two passport size photos on or before 10-11-2024.
For further details you may contact :-
Dr. Mohammad, Principal 9959939322, 9440007608
Dr. P.RATNAKAR, Hony.Secretary 9393674180

పోలీసుల త్యాగాలు మరువ లేనివి

- కలెక్టర్ సంతోష్

గద్వాల, అక్టోబర్ 21 : దేశరక్షణ, శాంతి భద్రతల కోసం విధి నిర్వ హణలో ప్రాణాలు కోల్పో యిన పోలీస్ అమరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని కలెక్టర్ సంతోష్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సంద ర్భంగా సోమవారం పోలీస్ పరేడ్ మైదానంలో అమరవీరుల స్తూపం వద్ద ఎస్పీతో కలిసి పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్ష ణలో శాంతి భద్రత, సమాజ రక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు. వారి త్యాగాలకు గుర్తుగా అక్టోబర్21వ తేదీన వారిని స్మరిం చకో వడం జరు గతుందన్నారు. పోలీస్ సేవల వల్లే సమాజంలో ప్రజలందరూ ప్రశాంత వాతా వరణంలో స్వేచ్ఛగా జీవిస్తు న్నారన్నారు. అనంతరం ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో శాంతి భద్రతల పరిరక్షణకోసం తమ ప్రాణాలర్పిం చిన పోలీస్ అమరుల త్యాగాలు వెలకట్టలేవని అన్నారు. భారత్ చైనా సరి హద్దుల్లో 1959లో విధులు నిర్వ హిస్తుం డగా చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూభాగాన్ని ఆక్ర మించేందుకు ప్రయత్నిం చడంతో సీఆర్ పీఎఫ్ దళం దీటుగా ఎదురొడ్డి పోరాడి పది మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయా రని గుర్తు చేశారు. అప్పటి నుంచి భారత జవాన్లు ప్రజా రక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగనిరతిని స్మరిం చుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21పో లీ స్ సంస్మరణ దినంగా పాటిస్తున్నామన్నారు. విధి నిర్వహణలో భాగంగా ఈ ఏడాది 214మంది వీర యోధులు అమరు డైనట్లు చెప్పా రు. కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అద నపు ఎస్పీ గుణశేఖర్, డీఎ స్పీలు సత్యనారాయణ, నరేందర్ రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రవల్లి మండలంలో..

ఎర్రవల్లి, అక్టోబర్ 21 : పోలీస్ అమర వీరుల త్యాగాలు మరవలేనివని బెటాలియన్ డీఐజీ సిద్ధిఖి పేర్కొన్నారు. మండలకేంద్రంలోని పదో బెటాలియన్‌లో సోమవారం పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. విధి నిర్వ హణలో ప్రాణాలు కో ల్పోయిన పోలీసులకు ని వాళులర్పించారు. ఈ సంద ర్భంగా డీఐజీ మాట్లాడు తూ కొత్తగా 527 మంది టీ జీఎస్పీ ట్రైనీ కాన్స్టేబుళ్లు బెటాలియన్‌లో ట్రైనింగ్ తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో బెటాలియన్ కమాం డెంట్ సాం బయ్య, అసిస్టెంట్ కమాం డెంట్ చౌహాన్, ఆర్ఐ ఆర్‌పీసింగ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే

ఎర్రవల్లిలో మాట్లాడుతున్న డీఐజీ సిద్ధిఖి

ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి

గద్వాల, అక్టోబర్ 21 : ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధా న్యతనిస్తూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ సంతోష్ అధికా రులకు ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 40 ఫిర్యాదులు అందాయి. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ లక్ష్మీనారా యణ, నర్సింగరావు, ఆర్డీవో రాంచందర్‌కు విన్నవిస్తూ అర్జీలు అంద జేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలు పెండిం గ్‌లో పెట్టకుండా ఎప్ప టికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

మృతుడి కుటుంబానికి పరామర్శ

అయిజ రూరల్, అక్టోబర్ 21 : మండలంలోని జడ దొడ్డి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అనంతరెడ్డి తల్లి సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెం దారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయుడు మృతు రాలి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

మహిళ ఆత్మహత్య

ఎర్రవల్లి, అక్టోబర్ 21 : పురు గుల మందు తాగి మహిళ ఆత్మ హత్య చేసుకున్న ఘటన మండలంలోని శేక్‌పల్లి గ్రామంలో చోటు చేసుకున్నది. ఎస్సై స్వాతి కథనం మేరకు.. గ్రామానికి చెందిన బసమ్మ (43) ఆరోగ్యం బాగాలేక జీవి తంపై విరక్తి చెంది పురు గుల మందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు కర్నూల్ దవా ఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. మృతు రాలి చెల్లి శకుంతల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరు పుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

గద్వాల (ఉండ వెల్లి), అక్టోబర్ 21 : ఉండ వెల్లి మండలం పుల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకో వాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం డీపీవో శ్యాంసుందర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలంపూర్ చౌరస్తాలో డీటీసీపీ అప్రూ వల్ పొందిన ప్రకృతినగర్ లేఅ వుట్‌లో ఎలాంటి డెవల ప్ మెంట్ చేయకుం డానే పది శాతం గ్రామపంచాయతీ పేరిట ఉన్న భూమికి మార్టిగేజ్‌ను పంచాయతీ కార్యదర్శి రిలీజ్ చేశారన్నారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మా ర్పీఎస్ నేత జయరాజు, మాజీ జెడ్పీ టీసీ రాజు ఉన్నారు.

వ్యక్తిపై దాడి : కేసు నమోదు

గద్వాల (ఉండవెల్లి), అక్టోబర్ 21 : గతంలో నమోదైన కేసు విషయంలో రాజీ పడాలని వ్యక్తిపై దాడి చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఎస్సై కథనం మేరకు.. ఉండవెల్లి మండలం తక్కశిల గ్రామానికి చెందిన నాగశేషుపై గతంలో మద్దిలేటి లక్ష్మీదేవి, శివ దాడి చేయడంతో కేసు నమోదు చేశారు. ఇం దులో రాజీ పడాలని శివ, మద్దిలేటి, లక్ష్మీదేవి.. నాగశేషుపై ఆదివారం రాళ్లు, కర్రలతో దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ధరూరు, అక్టోబర్ 21 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన చోటు చేసుకున్నట్లు ఎస్సై అబ్దుల్ షు కూర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం కేటీదొడ్డి మం డలం ఇర్కిచేడ్ తండాకు చెందిన రవీందర్‌నాయక్(23) ఆదివారం రాత్రి మండలంలోని కొత్తపాలెం గ్రామశివారు లో పొలం పనులకు వెళ్లాడు. కోతులగిద్ద స్టేజి వరకు వెళ్లి తిరిగి పొలానికి వస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న బొ లెరో వాహనం బైక్‌ను ఢీకొట్టడంతో అక్కడిక్కడే రవీంద ర్ నాయక్ మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ భూమిపై పరిహారం పొందడానికి ప్రయత్నాలు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కురువ విజయ్‌కుమార్

గద్వాల, అక్టోబర్21: చిన్నోనిపల్లి రిజర్వాయర్ కింద ముంపు గ్రామాల్లో ప్రభుత్వ భూమిపై పరి హారం పొందడా నికి అధికార పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు కురువ విజయ్‌కుమార్ ఆరో పించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లా డారు.నెట్టెంపాడ్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించే చిన్నోనిపల్లి రిజర్వాయర్(101 ప్యాకేజీ) కోసం ఐదు గ్రామాల నుంచి 2500 ఎకరాలు ప్రభుత్వం భూ సేకరణ చేసిందన్నారు. అందులో పట్టా భూమి కలి గిన రైతులకు గతంలోనే పరి హారం చెల్లించారన్నారు. 312 ఎకరాలు ఉన్న ప్రభుత్వ భూమిలో అసైన్డు భూమి 68ఎకరాలు ఉండగా దానిని సాగు చేస్తున్న 42 మంది రైతులకు పరిహారం ఇచ్చారని తెలి పారు. మిగిలిన 244ఎకరాలకు పరిహారం కాజేందుకు ప్రస్తుత అధికార పార్టీ నాయకులు ప్రయ త్నాలు చేస్తునట్లు ఆరోపించారు. వీరికి అధికారులు వత్తాసు పలుకుతున్నార న్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు విడుతలుగా భూ పంపిణీ చేసిందన్నారు. అసైన్డ్ కమిటీలో అర్హత కలి గిన రైతులే అసైన్డ్ రైతులు అవుతారన్నారు. అధికార పార్టీ నాయ కులు నకిలీ రైతులను సృష్టించి భూమిని కాజేందుకు ఫైల్ సిద్ధం చేశారని దీనికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సహకారం అంది స్తున్నారని ఆరో పించారు. వాస్తవ విషయాలు తెలియని అధి కారులు నకిలీ రైతులను అసైన్డ్ రైతులుగా గుర్తించి మంత్రి అండదండలతో పరిహారం కోసం ప్రభుత్వానికి నివేదిక ఇ చ్చారన్నారు. 2023మార్చిలో అధికారులు రిజర్వాయర్‌లో రైతులు భూములు కోల్పోయారని చెప్పి ల్యాండ్ అక్విజేషన్ చేయమని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని ఆరో పించారు. తప్పుడు రికార్డులు సృష్టించి అధికార పార్టీ నాయకులు కోట్లు కొల్ల గొట్టడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ముం పులో భూమి కోల్పోయిన నర్సింహులు అనే వ్యక్తి అధికా రులు పట్టా ఇచ్చారని అక్కడికి వెళితే ప్లాట్ లేదని చెప్పారు. అవినీతి పరులకు కొమ్ము కాస్తున్న అధికారులు జైలుకు వెళ్తా రని హెచ్చరించారు.పజా ప్రతినిధులకు అధికారులు కొమ్ము కాస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుందని ప్రభుత్వ భూమిపై పరి హారం పొందడానికి ప్రయత్నించే వారిపై మానవహక్కుల సంఘంకు ఫిర్యాదు చేయడంతో పాటు లోకాయుక్తను ఆశ్ర యిస్తామని కురువ విజయ్‌కుమార్ హెచ్చరిం చారు.ప్రస్తుతం ఉన్న రిజర్వాయర్‌ల మరమ్మతులకే దిక్కు లేదని అలాంటప్పుడు గట్టు లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద 15టీఎంసీల రిజర్వాయర్ నిర్మిస్తారని అధికార పార్టీ నాయకులు చెబుతు న్నారని ఎలా నీటి నిల్వ చేస్తారో ప్రజలకు చెప్పాలని డి మాండ్ చేశారు. పరిహారం కాజేసే విషయం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసు కెళ్తామన్నారు. కార్యక్రమంలో మం దమల్లికార్జున, బీచుపల్లి, దానం, విజయ్, రాము, నర్సిం హులు,రామకృష్ణ, బాలస్వామి పాల్గొన్నారు.